# ఇండియన్ పాలిటీ

## గ్రామీణ స్థానిక సంస్థలు

**1.** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఏ రోజు నిర్వహిస్తారు?

1) ఏప్రిల్ 24 2) ఏప్రిల్ 25 3) నవంబరు 26 4) జనవరి 26

**2.** ఏ గ్రామీణ స్థానిక సంస్థలకు పరోక్ష ఎన్నికలు జరుగుతాయి?

1) గ్రామపంచాయతీ సర్పంచ్ 2) గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు

3) గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ 4) ఎంపీటీసీ (MPTC) సభ్యులు

**3.** ఏ పట్టణ స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు జరుగుతాయి?

1) జిల్లా పరిషత్ ఛైర్మన్ 2) మున్సిపాలిటీ ఛైర్మన్

3) మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ 4) మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిలర్లు

**4.** రాష్ట్ర ఆర్థిక సంఘానికి సంబంధించిన రాజ్యాంగ నిబంధన ఏది?

1) 243I 2) 243K 3) 243G 4) 243E

**5.** రాష్ట్ర ఆర్థిక సంఘం తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?

1) రాష్ట్ర ముఖ్యమంత్రి 2) రాష్ట్ర గవర్నర్

3) రాష్ట్ర ఆర్థికమంత్రి 4) కేంద్ర ఆర్థిక సంఘం

**6.** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1994 2) 1995 3) 1993 4) 1992

**7.** రాష్ట్ర ఎన్నికల కమిషన్ పదవీ కాలం

1) 4 సంవత్సరాలు 2) 5 సంవత్సరాలు 3) 6 సంవత్సరాలు 4) 7 సంవత్సరాలు

**8.** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ సచివాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 2000 2) 1984 3) 1994 4) 2004

**9.** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థలకు మొదటగా ఎప్పుడు ఎన్నికలు నిర్వహించారు?

1) 1959 2) 1964 3) 1981 4) 1963

**10.** అశోక్ మెహతా కమిటీ సూచనల మేరకు మండల వ్యవస్థను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం?

1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక 3) ఒడిశా 4) తమిళనాడు

**11.** ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ సమితి వ్యవస్థను ఎప్పుడు రద్దు చేశారు?

1) 1985 2) 1992 3) 1993 4) 1984

**12.** పంచాయతీరాజ్ సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు ఎప్పుడు కల్పించారు?

1) 1985 2) 1994 3) 1993 4) 1992

**13.** ప్రస్తుతం అమల్లో ఉన్న పంచాయతీరాజ్ చట్టాన్ని ఎవరి సూచనలపై ఏర్పాటు చేశారు?

1) ఎం.టి. రాజు 2) సి.నరసింహం

3) జలగం వెంగళరావు 4) బి.పి.ఆర్. విఠల్

**14.** గ్రామసభకు సంబంధించిన రాజ్యాంగ ప్రకరణం?

1) 243A 2) 243K 3) 243I 4) 243D

**15.** గ్రామసభ సమావేశాలకు ఎవరు అధ్యక్షత వహిస్తారు?

1) గ్రామ సర్పంచ్ 2) గ్రామ ఉపసర్పంచ్

3) గ్రామ కార్యదర్శి 4) గ్రామంలో అత్యంత వయోవృద్ధుడు

**16.** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామసభ నిర్వహణకు 'కోరం' ఎంత?

1) $\frac{1}{10}$ వ వంతు 2) $\frac{1}{5}$ వ వంతు 3) $\frac{1}{20}$ వ వంతు 4) నిర్ణయించలేదు

**17.** పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సంవత్సరానికి ఎన్నిసార్లు గ్రామసభను నిర్వహించకపోతే సర్పంచ్ తన పదవిని కోల్పోతాడు?

1) రెండు 2) మూడు 3) నాలుగు 4) ఒక్కసారి

**18.** సర్పంచ్‌ను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకునే విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1980 2) 1981 3) 1984 4) 1983

**19.** గ్రామపంచాయతీ సర్పంచ్‌ను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలని సూచించిన కమిటీ?

1) జలగం వెంగళరావు కమిటీ 2) నరసింహం కమిటీ

3) దంత్‌వాలా కమిటీ 4) పై ముగ్గురూ

**20.** ఉపసర్పంచ్‌ను ఎవరు ఎన్నుకుంటారు?

1) సర్పంచ్ 2) గ్రామ ఓటర్లు 3) వార్డు సభ్యులు 4) గ్రామ ప్రజలు

**21.** వార్డు సభ్యులకు ఎంత వేతనం చెల్లిస్తారు?

1) రూ. 500 2) రూ. 1000

3) రూ. 750 4) వేతనాలు చెల్లించరు

**22.** వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఏ స్థాయిలో నిర్ణయిస్తారు?

1) రెవెన్యూ డివిజన్ స్థాయిలో 2) మండల స్థాయిలో

3) జిల్లా స్థాయిలో 4) గ్రామ స్థాయిలో

**23.** గ్రామపంచాయతీ జనాభా 300 లోపుంటే ఎంతమంది వార్డు సభ్యులు ఉంటారు?

1) అయిదు 2) ఏడు 3) తొమ్మిది 4) పదకొండు

**24.** గ్రామపంచాయతీ ...

1) చట్టబద్ధత ఉన్న సంస్థ 2) ఆస్తులను సమకూర్చుకోగలదు

3) నిబంధనల మేరకు ఆస్తులను కొనగలదు 4) అన్నీ

**25.** గ్రామపంచాయతీ నెలకు కనీసం ఎన్నిసార్లు సమావేశం కావాలి?

1) ఒక్కసారి 2) రెండుసార్లు

3) మూడుసార్లు 4) సమావేశం కావాల్సిన అవసరం లేదు

**26.** గ్రామపంచాయతీ సమావేశానికి కోరం ఎంత?

1) $\frac{1}{3}$ వ వంతు 2) $\frac{1}{4}$ వ వంతు 3) $\frac{1}{10}$ వ వంతు 4) కోరం నిర్ణయించలేదు

**27.** సర్పంచ్ లేని సందర్భంలో గ్రామపంచాయతీ సమావేశాలకు ఎవరు అధ్యక్షత వహిస్తారు?

1) పంచాయతీ సెక్రటరీ
2) సీనియర్ వార్డు సభ్యుడు
3) ఉప సర్పంచ్
4) ఎవరూ అధ్యక్షత వహించకూడదు

**28.** గ్రామ పాలనలో కార్యనిర్వహణ శాఖ ఏది?

1) గ్రామపంచాయతీ
2) వార్డు మెంబర్లు
3) గ్రామ సభ
4) సర్పంచ్, ఉపసర్పంచ్

**29.** స్థానిక సంస్థల ప్రతినిధులను తొలగించే అధికారం ఎవరికి ఉంది?

1) జిల్లా పంచాయతీ అధికారి
2) మండల అభివృద్ధి అధికారి
3) జిల్లా కలెక్టర్
4) తొలగించలేం

**30.** వార్డు సభ్యులు లేదా పంచాయతీ సభ్యులు తమ రాజీనామాను ఎవరికి సమర్పించాలి?

1) సర్పంచ్
2) పంచాయతీ సెక్రటరీ
3) మండల అభివృద్ధి అధికారి
4) రాజీనామా చేయరాదు

**31.** సర్పంచ్‌గా పోటీ చేయడానికి ఉండాల్సిన కనీస వయసు?

1) 18 సంవత్సరాలు
2) 25 సంవత్సరాలు
3) 30 సంవత్సరాలు
4) 21 సంవత్సరాలు

**32.** గ్రామపంచాయతీకి మొదటి పౌరుడు?

1) పంచాయతీ సెక్రటరీ
2) సర్పంచ్
3) సీనియర్ వార్డు మెంబర్
4) ఎం.పి.టి.సి.

**33.** ఉపసర్పంచ్‌ను ఎలా ఎన్నుకుంటారు?

1) రహస్య ఓటింగ్
2) సభ్యులు చేయి ఎత్తడం ద్వారా
3) 1 లేదా 2
4) నామినేటెడ్ చేస్తారు

**34.** ఉపసర్పంచ్ పదవి ఖాళీ అయితే ఎన్నిరోజుల్లోపు ఎన్నికలు నిర్వహించాలి?

1) 30 రోజులు
2) రెండు నెలలు
3) 6 నెలలు
4) 15 రోజులు

**35.** సర్పంచ్, ఉపసర్పంచ్ లేనప్పుడు గ్రామపంచాయతీ సమావేశ అధ్యక్షుడు?

1) పంచాయతీ సెక్రటరీ
2) సీనియర్ వార్డ్ మెంబర్
3) సమావేశాన్ని వాయిదా వేయాలి
4) హాజరైన సభ్యుల్లో ఒకరు

**36.** కింది వ్యాఖ్యల్లో సరైంది ఏది?

1) ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టవచ్చు
2) సర్పంచ్‌ను అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించవచ్చు
3) సర్పంచ్ తన రాజీనామాను ఉపసర్పంచ్‌కు సమర్పించాలి
4) పై మూడూ సరైనవే

**37.** ఎంపీటీసీ సభ్యుల ఎన్నికకు సంబంధించిన బ్యాలట్ పేపర్ ఏ రంగులో ఉంటుంది?

1) గులాబీ రంగు
2) తెలుపు రంగు
3) ఎరుపు రంగు
4) నీలం రంగు

**38.** గ్రామపంచాయతీ తప్పనిసరిగా విధించే పన్ను?

1) ఇంటిపన్ను
2) లైబ్రరీ సెస్సు
3) కాటా రుసుం
4) అన్నీ

www.eenadupratibha.net

39. గ్రామపంచాయతీలో వివాహాల నమోదు అధికారి?

1) సర్పంచ్ 2) పంచాయతీ సెక్రటరీ 3) ఆరోగ్య కార్యకర్త 4) ఎవరూ కాదు

40. గ్రామపంచాయతీ కార్యదర్శి ముఖ్య విధి?

1) గ్రామపంచాయతీ ఆధీనంలో పనిచేయాలి

2) గ్రామపంచాయతీ తీర్మానాలను అమలు చేయాలి

3) గ్రామపంచాయతీ ఆస్తులను, భూములను పరిరక్షించాలి

4) పైవన్నీ

41. జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ ఎక్కడ ఉంది?

1) హైదరాబాద్ 2) ఢిల్లీ 3) ముంబయి 4) చెన్నై

42. పార్టీరహిత ఎన్నిక దేనికి జరుగుతుంది?

1) గ్రామపంచాయతీ 2) మండల పరిషత్ 3) జిల్లా పరిషత్ 4) ఏదీకాదు

43. ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థను ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1959, జనవరి 26 2) 1959, నవంబరు 14

3) 1959, నవంబరు 1 4) 1959, జనవరి 1

44. స్థానిక ప్రభుత్వాలు ఏ జాబితాలో ఉన్నాయి?

1) రాష్ట్ర జాబితా 2) కేంద్ర జాబితా 3) ఉమ్మడి జాబితా 4) ఏదీకాదు

45. మండల పంచాయతీ విధానాన్ని అమలు చేసిన మొదటి రెండు రాష్ట్రాలు?

1) ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ 2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్

3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర 4) కర్ణాటక, మహారాష్ట్ర

46. స్థానిక స్వపరిపాలనా పితామహుడు ఎవరు?

1) రిప్పన్ 2) బెంటింక్ 3) మేయో 4) ఎవరూ కాదు

47. మండల పరిషత్‌లో ఉండాల్సిన కనిష్ఠ ఎంపీటీసీల సంఖ్య?

1) 10 2) 7 3) 8 4) 9

48. గ్రామపంచాయతీ సభ్యుల ఎన్నికలకు సంబంధించిన వివాదాలను ఎవరు పరిష్కరిస్తారు?

1) మండల అభివృద్ధి అధికారి 2) జిల్లా కలెక్టరు

3) జిల్లా పంచాయతీ అధికారి 4) జిల్లా మున్సిఫ్ కోర్టు

49. రాజ్యాంగంలోని ఏ నిబంధన పంచాయతీల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుంది?

1) నిబంధన 40 2) నిబంధన 41 3) నిబంధన 42 4) నిబంధన 43

50. పంచాయతీ వ్యవస్థ అమల్లో లేని రాష్ట్రం?

1) కేరళ 2) త్రిపుర 3) నాగాలాండ్ 4) అసోం

51. మండల పంచాయతీ వ్యవస్థను సిఫారసు చేసింది?

1) అశోక్ మెహతా కమిటీ 2) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ

3) నరసింహన్ కమిటీ 4) వెంగళరావు కమిటీ

**52.** స్థానిక సంస్థల్లో ఓటింగ్ వయసు ఎంత?

1) 16 సంవత్సరాలు 2) 18 సంవత్సరాలు 3) 21 సంవత్సరాలు 4) 25 సంవత్సరాలు

**53.** మండల పరిషత్‌కు ప్రత్యక్ష ఎన్నికలు జరిగిన సంవత్సరం?

1) 1984 2) 1985 3) 1986 4) 1987

**54.** ఆంధ్రప్రదేశ్ నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?

1) 1993 2) 1994 3) 1986 4) 1995

**55.** ఆంధ్రప్రదేశ్‌లో నూతన పంచాయతీరాజ్ చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 1994, మే 30 2) 1994, జూన్ 1 3) 1994, నవంబరు 26 4) 1994, జనవరి 1

**56.** జిల్లా పరిషత్‌లో స్థాయీ సంఘాల సంఖ్య?

1) 4 2) 5 3) 6 4) 7

**57.** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని అంచెల పంచాయతీ విధానం అమల్లో ఉంది?

1) 2 2) 3 3) 4 4) 1

**58.** ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్?

1) డాక్టర్ ఎన్. రమేష్ కుమార్ 2) వి. నాగిరెడ్డి

3) భన్వర్‌లాల్ 4) రమాకాంత్‌రెడ్డి

**59.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంఘం ప్రస్తుత అధ్యక్షుడు?

1) ఎం.ఎల్. కాంతారావు 2) డాక్టర్ ఎన్. రమేష్ కుమార్

3) యనమల రామకృష్ణుడు 4) భన్వర్‌లాల్

**60.** పంచాయతీలలో రిజర్వేషన్లకు సంబంధించిన రాజ్యాంగ నిబంధన?

1) 243A 2) 243B 3) 243C 4) 243D

**61.** పంచాయతీల అధికారాలు, విధులకు సంబంధించిన రాజ్యాంగ నిబంధన ఏది?

1) 243G 2) 243H 3) 243K 4) 243I

**62.** పంచాయతీలు నిర్వహించాల్సిన విధులను రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్‌లో పొందుపరిచారు?

1) 9వ 2) 10వ 3) 11వ 4) 12వ

## జవాబులు

1-1; 2-3; 3-4; 4-1; 5-2; 6-1; 7-2; 8-1; 9-2; 10-2; 11-1; 12-2; 13-4; 14-1; 15-1; 16-4; 17-1; 18-2; 19-4; 20-3; 21-4; 22-1; 23-1; 24-4; 25-1; 26-1; 27-3; 28-1; 29-3; 30-3; 31-4; 32-2; 33-2; 34-1; 35-4; 36-1; 37-1; 38-4; 39-2; 40-4; 41-1; 42-1; 43-3; 44-1; 45-2; 46-1; 47-2; 48-4; 49-1; 50-3; 51-1; 52-2; 53-4; 54-2; 55-1; 56-4; 57-2; 58-1; 59-1; 60-4; 61-1; 62-3.

**రచయిత: షేక్ పీర్‌సాహెబ్**